## క్లుప్తంగా

### బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్


సుజాత

పాల్వంచ: పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా కె.సుజాత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్ ఉన్న ధాకూ నాయక్ హైదరాబాద్ బదిలీ కాగా, కామారెడ్డి మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తున్న సుజాత పాల్వంచకు కేటాయించారు. గతంలో ఉమ్మడి జిల్లాలోని సత్తుపల్లి కమిషనర్‌గా ఆమె విధులు నిర్వర్తించారు. ఈసందర్భంగా సుజాత మాట్లాడుతూ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

### పంచారామాలకు ప్రత్యేక బస్సులు

మంచుపల్లి: కొత్తగూడెం నుంచి పంచారామాలతో పాటు అన్నవరానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ ఎం.దేవేందర్ గౌడ్ తెలిపారు. పంచారామాలు, అన్నవరానికి పాల్వంచ, కొత్తగూడెం నుంచి ఈనెల 3, 10, 14, 17, 24వ తేదీల్లో ప్రత్యేక బస్సులు ఉంటాయని పేర్కొన్నారు. పంచరామాలకు పెద్దలకైతే కొత్తగూడెం నుంచి రూ.1,760, పిల్లలకు రూ.940, పాల్వంచ నుంచి పెద్దలకు రూ.1,820, పిల్లలకు రూ.వెయ్యి చొప్పున, అన్నవరానికి కొత్తగూడెం నుంచి పెద్దలకు రూ.690 పిల్లలకు రూ.380, పాల్వంచ నుంచి రూ.720, రూ.390గా చార్జీలు కేటాయించినట్లు తెలిపారు. వీటితో పాటు శబరిమల వెళ్లే భక్తులు అద్దె బస్సుల కోసం 99592 25959, 73828 58008 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

### నేడు కాంగ్రెస్ పార్టీ సమావేశం

కొత్తగూడెంరూరల్: రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న కులగణనపై అవగాహన కల్పించేందుకు కొత్తగూడెంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బీ.శౌరి ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలోని సీసీఓ క్లబ్‌లో ఈ సమావేశం జరుగుతుందని వెల్లడించారు. పార్టీ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

### గ్రామసభలు నిర్వహించాలి

జూలూరుపాడు: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు లబ్ధిదారుల గుర్తింపు కోసం గ్రామసభలు నిర్వహించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శంగా జరిగేలా చేపట్టి పేదల సొంతింటి కలను నిజం చేయాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

### నేడు హరితహారం

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెంలోని పాండురంగ భజన మందిరిరం ఆలయ ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటనున్నట్లు ఈఓ సులోచన తెలిపారు. కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా మొక్కలు నాటనుండగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని వెల్లడించారు.

### అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు

టేకులపల్లి: టేకులపల్లి మండలం బేతంపూడి స్టేజీ తండాలోని అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు కుర్చీలు అందజేశారు. వెంకట్యాతండాకు చెందిన బోడ శ్రీరామ్ జ్ఞాపకార్థం ఆయన సోదరులు రాజు, రాజ్‌కుమార్ 15 కుర్చీలను టీచర్ సుగుణకు అందజేయగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఇల్లెందురూరల్: విద్యార్థి అమరులు జంపాల చంద్రశేఖర ప్రసాద్, నీలం రామచంద్రయ్య వర్ధంతిని ఈ నెల 4న నిర్వహిస్తుండగా జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ పిలుపునిచ్చారు. మండలంలోని కొమరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పీడీఎస్‌యూ నేతలు చంద్రశేఖరప్రసాద్, రామచంద్రయ్యను మండలంలోని చీకటి గండ్ల వద్దకు పోలీసులు తీసుకొచ్చి అక్రమంగా ఎన్‌కౌంటర్ చేశారని గుర్తుచేశారు. ఈమేరకు చీకటిగండ్ల వద్ద 4వ తేదీన సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలపారు. ఈసమావేశంలో నాయకులు మోతీలాల్, గాంధీ, జోగ కృష్ణ, రవి పాల్గొన్నారు.

### గని ప్రమాద మృతుడికి నివాళి

ఇల్లెందురూరల్: భూగర్భగని ప్రమాదంలో మృతిచెందిన పూనెం ముత్తయ్య 50వ వర్ధంతి సందర్భంగా మండలంలోని అందుగులబోడు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆయనకు నివాళులర్పించారు. మండలంలోని మామిడిగూడెం గ్రామపంచాయతీ పరిధి అందుగులబోడుకు చెందిన ముత్తయ్య ఇల్లెందు ఏరియా 21పిట్‌లో భూగర్భ గని పనిచేస్తూ 1973లో దీపావళి రోజున బొగ్గు పెళ్లలు విరిగిపడగా మృతి చెందాడు. ఈమేరకు ఆయన సమాధి వద్ద కుటుంబీకులు, గ్రామస్తులు నివాళులర్పించి బాణసంచా కాల్చారు.

# నెరవేరుతున్న ఆదివాసీల కల

- నల్లబండబోడుకు బీటీ రోడ్డు నిర్మాణం
- ఏళ్ల తర్వాత రాకపోకలకు తీరనున్న ఇక్కట్లు
- ఇకపై సాఫీగా సాగనున్న ప్రయాణం


అనంతారం - నల్లబండబోడు మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి వేసిన మెటల్

జూలూరుపాడు: మండలంలోని నల్లబండబోడు ఆదివాసీ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జూలూరుపాడు నుంచి గ్రామానికి మిగిలిన 4కి.మీ. మేర బీటీ రోడ్డు పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేయగా లోక్‌సభ ఎన్నికల కోడ్ ముశాక కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. నాటి ముమ్మరంగా సాగుతుండడంతో ఏళ్లుగా సరైన రహదారి లేక అవస్థ పడిన ఆదివాసీ గిరిజనుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**వచ్చివెళ్లాలంటే అవస్థ**

మండల కేంద్రమైన జూలూరుపాడుకు 8 కి.మీ. దూరాన అటవీ ప్రాంతంలో నల్లబండబోడు గ్రామం ఉంటుంది. అనంతారం నుంచి నల్లబండబోడు వరకు సుమారు 4 కి.మీ. మేర సరైన రోడ్డు లేక ఆదివాసీ గిరిజనులు ఇన్నాళ్లు అవస్థ పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంపై ఎవరూ శ్రద్ధ చూపలేదు.ఈ గ్రామంలో 51 కుటుంబాలు, 200 మంది జనాభా ఉంటుంది. రోడ్డు సౌకర్యం సరిగా లేక అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, వృద్ధులను ఆసపత్రికి తీసుకెళ్లాలంటే నల్లబండబోడు నుంచి అనంతారం వరకు నాలుగు కి.మీ. దూరం అటవీ ప్రాంతంలో రాళ్లు తేలిన రోడ్డు, ముళ్లపొదలు, చెట్లతో


రోడ్ రోలర్‌తో చదును చేస్తున్న దృశ్యం

మూసుకపోయి ఉండడంతో ఆదివాసీ గిరిజనులు నరకయాతన పడ్డారు. ఇక రాత్రి వేళ గ్రామానికి రావాలన్నా, పోవాలన్నా భయంతో వణికిపోయేవారు.

**చకచకా పనులు**

అనంతారం నుంచి నల్లబండబోడు వరకు బీఆర్‌ఎస్ హయాంలో బీటీ రోడ్డు మంజూరైనా కార్యరూపం దాల్చలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శంకుస్థాపన చేసినా పనులు మొదలు కాకపోవడంతో గిరిజనులు నిరాశ చెందారు. అయితే, ఆతర్వాత పనులు మొదలుకావడం.. చకచకా జరుగుతుండడంతో నల్లబండబోడు ఆదివాసీ గిరిజనులతోపాటు అనంతారం రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా మెటల్ పరిచి, రోలర్‌తో రోలింగ్ చేస్తున్నారు. మరో రెండు, మూడు వారాల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కానుంది.

**బాధలు తీరనున్నాయి..**



తాత, తండ్రుల కాలం నుంచి నల్లబండబోడు నుంచి అనంతారం వరకు సరైన రోడ్డులేక అవస్థ పడ్డాం. బీటీ రోడ్డు వేస్తుండడంతో మా బాధలు తీరనున్నాయి. ఏళ్లుగా ఎదురు చూస్తుండగా ఎట్టకేలకు రోడ్డు మంజూరు కావడం సంతోషంగా ఉంది.

– వర్సా చంద్రయ్య, నల్లబండబోడు

**ఆస్పత్రికి వెళ్లాలన్నా ఇబ్బందే...**



ఆస్పత్రికి వెళ్లాలన్నా ఇబ్బంది పడేవాళ్లం. గ్రామం నుంచి అనంతారం వరకు రాళ్లు తేలి, ముళ్లపొదలతో మూసుకుపోయి కష్టంగా ఉండేది. ఇప్పుడు సీతారామ కాల్వపై బ్రిడ్జి పూర్తికాగా, బీటీ రోడ్డు పనులు జరుగుతుండడంతో మా కష్టాలు తీరనున్నాయి.

– బచ్చల బుచ్చెమ్మ, నల్లబండబోడు

**సంతోషంగా ఉంది...**



బీటీ రోడ్డు పనులు జరుగుతుండడం సంతోషంగా ఉంది. గత 150 ఏళ్ల క్రితం నుంచే గ్రామం ఉన్నట్లు మా పెద్దలు చెప్పేవారు. నా చిన్ననాటి నుంచి రోడ్డు సక్రమంగా లేక ఇబ్బంది ఇప్పుడు రోడ్డు నిర్మిస్తుండడంతో ఏళ్ల నాటి మా కల నెరవేరుతోంది.

– కళ్లెం రాములు, నల్లబండబోడు

## కొత్తగూడెం ఏరియాలో 104శాతం బొగ్గు ఉత్పత్తి

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలో అక్టోబర్ నెలకు సంబంధించి 104శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియాకు నిర్దేశించిన 12.40లక్షల టన్నుల లక్ష్యానికి గాను 12,87,777 టన్నుల ఉత్పత్తి నమోదైందని వెల్లడైంచారు. గడిచిన ఏడు నెలల్లో పరిశీలిస్తే 77.48లక్షల టన్నుల్లో 73,25,532 టన్నులు(95 శాతం) ఉత్పత్తి సాధించామని తెలిపారు.

**ఇల్లెందులో 139శాతం...**

ఇల్లెందు: బొగ్గు ఉత్పత్తిలో ఇల్లెందు ఏరియా అగ్రస్థానాన నిలిచిందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఇల్లెందులోని కార్యాలయంలో శుక్రవారం ఆయన అక్టోబర్ నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. అక్టోబర్‌లో 3.12 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించగా 4.34 లక్షల టన్నుల ఉత్పత్తితో 139 శాతం సాధించామని తెలిపారు. అంతేకాక 2.12 లక్షల టన్నుల బొగ్గు రైలు మార్గం ద్వారా, 0.44 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గంలో, మరో 1.72 లక్షల టన్నులు ఆర్‌సీహెచ్‌పీ ద్వారా రవాణా చేశామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 20.09 లక్షల టన్నులకు గాను 24.27 లక్షల టన్నులు ఉత్పత్తి (121 శాతం) నమోదైందని తెలిపారు. కాగా, ఏరియాను ఉత్పత్తి, రవాణాలో అగ్రస్థానంలో నిలిపిన ఉద్యోగులు, కార్మికులను జీఎం అభినందించారు. ఈ సమావేశంలో అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, గిరిధర్‌రావు, జీ.వీ.మోహన్‌రావు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలు కోసం 6న ధర్నా

కొత్తగూడెంఅర్బన్: విద్యాహక్కు చట్టం–2009ను పకడ్బందీగా అమలు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 6న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ వెల్లడించారు. కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం 6 – 14 ఏళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాల్సి ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం రిజర్వేషన్ కూడా అమలుకావడం లేదని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కామేష్ కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంధం మల్లికార్జునరావు, వీరూనాయక్‌తో పాటు సాయి, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కామేష్

### సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన

ఇల్లెందురూరల్: ఏ ఇల్లు కూడా వదలకుండా సర్వే చేయాలని ఎంపీడీఓ ధన్‌సింగ్, తహసీల్దార్ రవికుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బందికి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, తహసీల్దార్ మాట్లాడుతూ 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలని తెలిపారు. సర్వేలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎంపీఓ చిరంజీవి, ఏపీఎం దుర్గారావు పాల్గొన్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టేకులపల్లి: జ్వరాల వ్యాప్తి నేపథ్యాన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టేకులపల్లి మండల వైద్యాధికారి కందుల దినేష్ సూచించారు. సులానగర్ పీహెచ్‌సీ ఆధ్వర్యాన చింతోనిచెలక తండా గ్రామంలో శుక్రవారం జ్వర సర్వే చేపట్టారు. అలాగే, పిల్లలకు విటమిన్ 'ఏ' ద్రావణం అందించారు. ఈసందర్భంగా దినేష్ మాట్లాడుతూ ఇళ్లలోనే కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఉద్యోగులు కౌసల్యసింగ్, గుజ్జ విజయ, ధనసరి రాంబాబు, వీరభద్రమ్మ, లక్ష్మీబాయి, కమల, సుజాత, పద్మ, ఆదిలక్ష్మి, జయమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులు నింపిన దీపావళి!


టేకులపల్లి : దీపావళి వేడుకల్లో చిన్నారులు


ఇల్లెందు : దీపావళి సంబురాల్ల ఎమ్మెల్యే కనకయ్య, కాంగ్రెస్ శ్రేణులు

దీపావళి పండుగను కొత్తగూడెం, ఇల్లెందు నియోజవర్గాల్లో ప్రజలు గురువారం వేడుకగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, మరికొందరు ఇళ్లలో లక్ష్మీపూజ నిర్వహించగా, కొందరు బొమ్మల కొలువు ఏర్పాటుచేశారు. ఇక సాయంత్రం ఇళ్లలో దీపాలు వెలిగించి చిన్నాపెద్ద తేడా లేకుండా బాణాసంచా కాలుస్తూ సంబురంగా గడిపారు. ఇళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించగా.. మరోపక్క బాణాసంచా కాలుస్తుండడంతో వెలుగులు విరజిమ్మాయి.

– సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు రూరల్ : బొమ్మల కొలువు వద్ద చిన్నారి


ఇల్లెందు : టపాసులు కాలుస్తున్న బీఆర్‌ఎస్ నేత దిండిగాల రాజేందర్, తదితరులు


పాల్వంచ రూరల్ : రెడ్డిగూడెంలో బాణాసంచా కాలుస్తున్న మహిళలు


ఇల్లెందు రూరల్ : డాక్టర్ కవిత – డాక్టర్ మోతీలాల్


కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెంలో బాణాసంచా కాలుస్తూ..


కొత్తగూడెం టౌన్ : దీపాలు వెలిగిస్తున్న డీడబ్ల్యూఓ స్వర్ణలత


జూలూరుపాడు : పడమటనర్సాపురంలో..

# అమరవీరుల బాటలోనే పయనం

సంస్మరణ సభలో గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ



ఇల్లెందు : పడగాల వెంకన్న స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ


పాల్వంచ : అంబేద్కర్ సెంటర్‌లో మాట్లాడుతున్న నాగేశ్వరరావు, పక్కన నాయకులు

ఇల్లెందు: కష్టాలు, నష్టాలు ఎదురైనా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి అమరులైన నేతల బాటలోనే తమ పయనం సాగుతుందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ వెల్లడించారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఇల్లెందులో శుక్రవారం పగడాల వెంకన్న స్థూపం వద్ద జెండా ఆవిష్కరించడంతో కాచనపల్లి, ముస్మీ, గొందిగూడెం,చీకటిగండ్ల, లడాయి గడ్డా, ఎల్లన్న, రోళ్లగడ్డ అమరులకు నివాళులర్పించి మాట్లాడారు. నాయకులు యాకూబ్‌షావలీ, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, మల్లేష్, గురునాథం, వీరన్న, రంజాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, న్యూడెమోక్రసీ ఆధ్వర్యాన అమరుల స్మారక స్థూపాల వద్ద జెండాలు ఎగురవేసి నివాళులర్పించారు. నాయకులు మధు, జడ సీతారామయ్య, తుపాకుల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసుద్దీన్, సారంగపాణీ, మోకాళ్ల రమేష్, నరాటి వెంకన్న, ఉపేందర్, పోషం బాబు, ఎనగంటి చిరంజీవి, ఇర్ప రాజేష్ పాల్గొన్నారు.

■ టేకులపల్లి: టేకులపల్లిలో కాచినపల్లి అమర వీరుల స్తూపం వద్ద ఎన్డీ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, భూక్య హరోజ్య, డి.ప్రసాద్ నివాలులర్పించి మాట్లాడారు. నాయకులు ఎట్టి నర్సింహారావు, గుగులోతు రాంచందర్, బానోతు వెంకట్రాం, వెంకన్న, శంకరాచారి, భూక్యా నర్సింగ్, బాలాజీ, భూక్యా కీర్యా, బోడ మంచా, బిచ్చా, చింతా లాలమ్మ, నోముల భానుచందర్ పాల్గొన్నారు.

■ పాల్వంచ: భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల ఆశయాలను సాధించాలని న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. అమర వీరులను స్మరిస్తూ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఆవిష్కరించాక అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు వై.శ్రీను, కె.నరసింహారావు, ఎస్.భాస్కర్, మల్లేష్, కొమ్ము నాగయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, సంపత్ కుమార్, రమేష్, రామస్వామి, భీమ, వెంకన్న, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

■ ఇల్లెందురూరల్: పేద ప్రజల తరపున పోరాడుతూ అసువులు బాసిన వారి ఆశయ సాధన కోసం పోరాడాలని న్యూడెమోక్రసీ నాయకుడు నరాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని చల్లసముద్రంలో అమరవీరులకు నివాళులర్పించగా ఆయన మాట్లాడారు. నాయకులు బైరెడ్డి అనిల్ రెడ్డి, కల్తీ సుభద్ర, గురుస్వామి, దొంతు లక్ష్మయ్య, వెంకన్న, సైదులు, అక్బర్, కోటయ్య పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

పాల్వంచ/కొత్తగూడెం అర్బన్: సుమారు 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చూసిన తాను తుది శ్వాస వరకు ప్రజాసేవలోనే కొనసాగుతానని మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పాత పాల్వంచలో శుక్రవారం ఆయన పుట్టిన రోజు వేడుకలు జరగగా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో కిలారు నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్, మడివి సరస్వతి, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, భట్టు మంజుల, సింధు తపస్వి, కొత్తగూడెం వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్‌బండారితో పాటు పి.రాజు, కాళీ, తిరుపతి, కుమార్, మణికంఠ, టోల్లు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.


వనమాను సన్మానించిన నాయకులు

## కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా రజనీబాబు

జూలూరుపాడు: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ వైరా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జూలూరుపాడు న్యూకాలనీకి చెందిన కాశిమళ్ల రజనీబాబు నియమితులయ్యారు. ఆయనకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. కాగా, రజనీబాబును కాంగ్రెస్ నాయకులు పలువురు శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మాలోత్ మంగీలాల్ నాయక్, కొదుమూరి కోటేశ్వరరావు, దుద్దుకూరి మధుసూదన్‌రావు, నున్నా రంగారావు, చాపలమడుగు లక్ష్మణ్, బుంగా శ్రీనివాస్, నర్వనేని పుల్లారావు, వేల్పుల నర్సింహారావు, బానోత్ నవీన్, మాచినేని సత్యనారాయణ, పోతురాజు నాగరాజు, ఎస్.కే.మైబూ, బానోత్ రాంజీ, నాగరాజు పాల్గొన్నారు.


రజనీబాబును అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఇంటి వద్ద ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలలు నివాళులర్పించారు. నాయకులు ఏనుగుల అర్జున్‌రావు, మోత్కూరి ధర్మారావు, కాసుల వెంకట్, రజాక్, మండే వీరహన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇల్లెందులో ఇందిరా విగ్రహం వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ నేతలు పులి సైదులు, డానియేల్ తదితరులు నివాళులర్పించారు. నాయకులు యదళ్లపల్లి అనసూర్య, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చల్లా శ్రీనివాస్, గండె సదానందం, మండల రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే, జూలూరుపాడు కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించగా నాయకులు రోకటి సురేష్, కొలిపాక వెంకటేశ్వర్లు, బానోత్ నవీన్, రాంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఇక పాల్వంచలో ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కనగాల నారాయణ, తుమ్మల శివారెడ్డి, ఎస్‌వీఆర్‌కె.ఆచార్యులు, కాల్వ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెంలోని రామవరంలో ఇందిరా విగ్రహానికి నాయకుడు మోత్కూరి ధర్మారావు ఆధ్వర్యాన నివాళులర్పించగా నాయకులు రజాక్, కాసుల వెంకట్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కొత్తగూడెం రూరల్ : ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్, నాయకులు

### ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

జూలూరుపాడు: జూలూరుపాడులోని పాపకొల్లు క్రాస్ రోడ్డులో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు యల్లంకి మధు, గార్లపాటి శివకృష్ణ, ఎస్.కే.చాంద్ పాషా, పత్తిపాటి మహేష్, మహేష్, కనకపూడి నర్సింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో...**

టేకులపల్లి: కార్మికుల వారి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ ఆధ్వర్యాన నిరంతరం పోరాటాలు కొనసాగుతున్నాయని సీపీఐ నాయకుడు గుగులోత్ రాంచందర్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకల్లో ఆయన జెండా ఎగురవేసి కేక్ కట్ చేశాక మాట్లాడారు. నాయకులు ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, శ్రీరాములు, తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్, కె.సతీష్, జి.యువరాజు పాల్గొన్నారు.

### అవినీతి అంతానికి నడుం బిగించాలి..



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సీఈ

పాల్వంచ: అవినీతిని రూపుమాపేలా భావిభారత పౌరులైన విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని కేటీపీఎస్ 5, 6వ దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు సూచించారు. నిఘా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడమే కాక 'అవినీతి నిర్మూలన' అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడగా విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎస్.రమేష్, అసిస్టెంట్ డివిజనల్ ఫైర్ ఆఫీసర్ డి.సునీల్, ప్రిన్సిపాల్ రవికుమార్‌తో పాటు జి.మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.